# నేనెలా చెప్పాలి?

★

రచన : బి. సుమతి

రాజు తన అనుభవాల్ని చెప్పుతుంటే ఏమనాలో తోచలేదు. మనిషి తన పిచ్చి తనదే చెప్పుకుంటూపోతున్నాడు. లీలను ప్రేమిస్తున్నాడట.

లీల వ్యక్తిత్వం ఎవ్వరికీ అర్థం కాదు. మనిషి ఖచ్చితంగా మాట్లాడుతుంది. కొత్త మనిషిని అయినా ఆప్యాయంగా పలకరిస్తుంది, ఆదరిస్తుంది. ఎంతో మంది యువకులు ప్రేమిస్తుం దనుకున్నారు. ఎన్నో వేషాలు వేశారు. నేనూ అదే అనుకొన్నాను. కాని ఆమె ఇచ్చిన సమాధానాలవల్ల మనిషిని తప్పుగా అర్థం చేసుకున్నా ననుకున్నాను, తప్పుకున్నాను. కాని ఆ వ్యక్తిమీద ఎందుకో ఎనలేని గౌరవానురాగాల్ని పెంచుకొన్నాను. కాని ఈరోజు రాజు చెప్పే మాటలు వింటే ఆశ్చర్యంతోపాటు అనుమానపు రేఖలుదయించాయి.

'మరి పెళ్ళి చేసుకోగలవా? ఉండబట్టలేక అడిగాను.'

పెళ్ళి? మనిషి ఎదురుగా ఉండి సమస్త సుఖాలు అందిస్తుంటే ఎందుకోయ్!

విసురుగా వచ్చిన జవాబుకు నిలువునా నీరైపోయాను. ఒక అమాయకు రాలి



జీవితాన్ని ఎందుకు నాశనం చేస్తావ్ రాజు? నిలదీసి అడుగుదామనిపించింది, కాని వాడి ముఖం చూస్తే అడగబుద్ధి కాలేదు. లీల నాకేమీ కాదు కాని, మనిషికి మనిషిపై ఉండే సానుభూతి, అందుకే నేను బాధ పడ్తున్నాను. తనకు చీమకుట్టినట్లైనా లేదే? ఎవరూ సాధించలేనిది సాధించానని గర్వమా? ఊహుఁ కాదట. ఆ ప్రేమ వెనుక లీల అంటే రాజుకి అసహ్యమట. దీనికి కారణం ఎవరు? నిజానికి ఈ అసహ్యానికి కారణం లీల ప్రవర్తనే ఏమో. తన హద్దు మర్చిపోయి తిరిగింది. కనిపించినవాడినల్లా పలకరించి వెన్నెల చిలకరించింది. అందరూ వదంతులు లేవదీశారు. కాని నిజంగా జరిగిన ఈ సంఘటనను ఎవరూ లేవదీయ రేమిటి? అందుకేనేమో లోకంకు కళ్ళు లేవంటారు.

చూడు రాజు నువ్వు చదువుకున్నవాడివి. నీకూ ఆలోచించే శక్తి ఉంది. నీకున్న తెలివిని సద్వినియోగం చేయి. లీలను నీవు ప్రేమించడమే నిజమయితే నీ జీవితంలోకి ఆహ్వానించి

అర్ధాంగిగా స్వీకరించు. కామించడమే అయితే లీలను గూర్చిన యోచనలను త్రెంచు. మాట్లాడవేం రాజు!

నాకు నేనై ఇంతవర కెవ్వరినీ బలవంతంగా ఏమీ కోరలేదు. కోరనుకూడా. అలాగే నేను లీలను నువ్వు కావాలని అడగలేదు. అందంగురించి పొగడలేదు. నువ్వు నమ్ము నమ్మకపో జీవితంలో ఒకే ఒకసారి ప్రేమించాను, ఫలితం అవమానం. పవిత్రంగా మనసులో ఆ మగువను దాచుకొన్నాను. నాకు మిగిలిం దేమిటి? చివరకు ప్రేమించిన వ్యక్తి ముఖం చూద్దామన్నా అవకాశం చిక్కలేదు. ఎన్నో రోజులు తపించాను. అదే జానపద కాలమయితే దేవతలే సాక్షాత్కరిస్తున్నారేమో? కాని నా కోరిక తీరలేదు. ఆనాటినుంచి ఈనాటిదాకా జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను. డబ్బుతో సుఖాన్ని కొనుక్కొన్నాను, అలాగే గడుపుతున్నాను. నువ్వు రోజూ పెళ్ళి చేసుకొమ్మని అడుగుతున్నావు కాని, అమ్మా నాన్న అడిగీ అడిగీ విసుగెత్తారు. మళ్ళీ ఆ మాట నాముందు ఎత్తడం లేదు. నీకు తెలియదు అశోక్. జీవితంలో ఎంతో పోగొట్టుకున్నవాడిని, నా మనసులో ఏదో వెలితి ఉన్నా నలుగురిలో నవ్వుతూ తిర్గుతున్నా పెళ్ళి అయిన తర్వాత నా భార్యకు పరిపూర్ణ న్యాయంచేకూర్చలేను, పాత జ్ఞాపకాలే వెంటాడుతాయి.

పైలా పచ్చీసుగా తిరిగే రాజు గుండెల్లో ఇన్ని మంటలు ఉన్నా ఎంత హాయిగా తిరుగుతున్నాడు. రాజు వెనకాల ఇంత కథ దాగున్నదా? ఎన్నో ప్రశ్నలు ఊహ కందని జవాబులు. అయితే రాజు నడిచే మార్గం తప్పు కాదా? మరి వాడి మార్గం ఏమిటి? ఇవన్నీ నాలో సుళ్ళు తిరుగుతున్న ప్రశ్నలు.

"రాజు నీ బాధ నా కర్థమైంది, కాని లీలకు అన్యాయ మెందుకు చేస్తావ్!"

అశోక్ ఈసారి మాత్రం మళ్ళీ అన్యాయం అనవద్దు. నేను చెప్పాను నీకింతవరకు, ఎవరి దగ్గరా బలవంతంగా ఏదీ ఆశించనని, లీల తనకుతానే నా దగ్గరికి వచ్చిందంటే నువ్వు నమ్ముతావా? నీకు తెల్సు లీల ఎవ్వరితో నయినా ఆప్యాయంగా పలకరిసుందని, అలాగే నాతోనూ మాట్లాడింది. లీల నన్ను కోరుతుంది, ఆ రోజు నన్ను రాక్షసత్వం ఆవరించిం



దేమో? ఇంటికి వెళ్ళాను, లీలా నాకు స్లీపింగ్ పిల్సు ఇచ్చేయ్, నేను చావాలను కుంటున్నానని అన్నాను.

“మీ రెండుకండీ చావడం, చావుతో మీ కేం పని” నువ్వు నావైపు ఎందుకు చూస్తున్నావు లీలా, నీకు నేను ఏ న్యాయమూ చేయలేను, చూస్తూ బ్రతుకలేను.

“అది నా పిచ్చి, నేను చూస్తే మీ కేం” నిర్లక్ష్యం తొణికింది.

లీలా అది నీ పిచ్చి, అలా చూస్తే నేనెవర్నీ ఏనాడూ బలవంతంగా కోరలేదు, నిన్నూ బలవంతం చేయను, కాని ఈ నాటినుంచి నువ్వు నా మార్గంనుండి తప్పుకుంటే సంతోషిస్తాను అంటూ వచ్చేశాను.

ఎదురుచూడని ప్రశ్న రాజు అడుతుంటే జవాబు చెప్పలేకపోయాను, కారణ మేమిటో నాకే తెలియ దనుకుంటాను. రాజును చూస్తుంటే బాధ, కించిత్తు ఈర్ష్యా జనిస్తుంది. ఎవ్వరూ లేనట్లు, లీల వీడినా ఆశించడం, నాలో మళ్ళీ ప్రశ్నాపరంపరలు, రాజుకు ఏమి జవాబివ్వాలి.


అశోక్! నువ్వు జవాబు చెప్పలేవు. మానవనైజమే అంత. నాతో చాలామంది చాలామాటలు చెప్పారు.

అశోక్! నా కెవరి సానుభూతి అవసరం లేదు, సహాయం కూడా అవసరం లేదు. నా జీవితమిక ఇంతే, వృద్ధ తల్లి తండ్రులు వారి ఆశలు తీర్చడానికయినా నేను పెళ్ళి చేసుకోవాలి తప్పదు. ఎప్పుడు చేసుకొంటావు? వారికి నచ్చిన అమ్మాయినే, నువ్వు రచయితవి అశోక్! నీ కలం ఎలాగైనా పారుతుంది, రాజు చపల చిత్తుడని రాస్తావో? వెర్రివాడని రాస్తావో? అమాయకుడనుకుంటావో? గుండెల నిండా బాధలు నింపుకొని తొణికనికుండ అంటావో? అంతా నీ ఇష్టం, కాని నా ఈ జీవితంలోనే తెలియని ఎన్నో ప్రశ్నలున్నాయి.

చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము చక్కని అమరిక.

నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,
విశిష్టతకు ప్రసిద్ధిచెందినది.
అన్ని విధములైన కలర్ కమలములూ
మావద్ద దొరుకును.
మా వజ్రములకు గ్యారంటి ఇవ్వబడును.




: తయారించువారు :

NOVEL DIAMOND WORKS,
West Rani Street : : Tiruchirappalli-8

# ఆలాపన

★

* రచన : శ్రీ విజయభాస్కర్ *



నా పేరు విద్యాసాగర్. నేను చిననాటినుండి అతి గారాబంగా పెరిగాను. చిననాడు ముద్దుమోముచూసి ప్రతి ఒక్కరు ప్రీతితో ముద్దాడేవారు. వీడికి రాజ యోగం ఉందని పండితులు చెప్పారు. అదృష్ట జాతకుడని జ్యోతిష్యులు చెప్పారు. నేను పుట్టిన వేళా విశేషమేమో! మా ఇంట్లో లక్ష్మి తాండవించింది. హస్త రేఖ అదృష్ట అని తెలిసినవాళ్ళు చెప్పారు. దొబ్బ పండులా ఉన్న నన్ను అమ్మలక్కలంతా ఎత్తుకుని ఆడించేవారు.

కాల గమనములో జాతకమే తలక్రిందులయింది. నాపై అందరికి ద్వేశం ఏర్పడసాగింది. ప్రేమించేవాళ్ళు అసహ్యించుకో సాగారు. ముద్దాడేవాళ్ళు మూతి దింపేవారు. కొందరి జీవితాలకు నా పుట్టుక అదృష్టం కాగా, నా జీవితం దురదృష్టంవైపు దారితీసింది, రానురాను ఆశా జ్యోతులు ఆరి పోసాగాయి. ఊహాలు ఊహాలుగానే మిగిలిపోయాయి. నేను కన్న బంగారు కలలు కల్లి బంగారమయింది. చూపుల కిరణాలు ఒకప్పుడు ఆకర్షవంతమయినా, ఇప్పుడుమాత్రం కంపు కొడుతున్నాయి.

ఒకప్పుడు హృదయానందబరితులయి చూసేవాళ్ళు ఇప్పుడు వింతగా చూస్తున్నారు. ప్రాణ స్నేహితులే ఆగర్భ శత్రువులయినారు. భాగ్యరేఖ నేడు దుర్భర అవస్తలో కొట్టుకుంటున్నది.

చిర హాస్య వదనం నేడు...ఎండి...వాడి రాలి పోతున్నట్లుగా ఉంది. కోరిక పడ్డవాళ్ళు కోరి దూరం పొమ్మంటున్నారు. నా అన్నవాళ్ళే నాకు గంజికూడా పోయమంటున్నారు. విశం త్రాగమనడం లేదు. విశం లాంటి బాధల పడమంటున్నారు. నేనంటే గిట్టని వాళ్ళకు నాపై జాలి వేసింది. జీవితాన్ని ధైర్యంతో ముందుకు సాగనివ్వమంటున్నారు.

చివరకు ఒక నిశ్చయానికొచ్చాను. చీకటి ఎంత కాలం...? వెలుగు ఎంత కాలం...? అలాగే జీవితంలో కష్టసుఖాలు ఉన్నాయని అర్థం చేసుకున్నాను. కాని, నానుండి చీకటి దూరం కావడం లేదు. చీకటిని వీడి ముందుకు పోతున్న కొలది కారు చీకట్లే ఎదురైంది. అయినా ముందుకు నడుస్తూనే ఉన్నాను. మధ్యలో ఎన్నో ఆటంకాలు వస్తూనే ఉన్నాయి. వాటిని ఎదుర్కొంటున్నాను. కాని, ఎంత కాలమని ఈ జీవితాన్ని ముందుకుపోనివ్వను. నాలో ఓపిక నశించిపోతున్నది. చరమ ఘట్టంలో అడుపెట్టాను. కాని చీకటి నన్ను విడవడం లేదు, వెలుగు దరి చేరడం లేదు. కాని నా మనస్సు చెబుతూనే ఉంది. తల వంచకు, చీకటికి భయపడకు, ఎదుర్కొంటూ ముందుకు సాగిపో! వెలుగు కనిపించక పోదు. రాబోయే వెలుగుకోసం చీకటిని చీల్చుకుంటూ పోతున్నాను.

చివరకు మరో నిర్ధారణకు వచ్చాను. ఎంత చీకటిని చీల్చుకుంటూపోయిననూ చీకటి ఎంత కాలముండాలో అంత కాలముంటుంది. అలాగని ఊరుకుంటే...

---

నాతో చెప్పకూడదా అంటావేమో? కాని లాభం లేదు అశోక్. అన్నింటికీ కాలమే జవాబివ్వాలి. నీలో లీల పట్ల ప్రేమైనా గౌరవాన్ని పెంచుకుంటే అలాగే పదిల పర్చుకో, ఒక స్నేహితుడువి, పాఠకుల మనస్సెరిగిన రచయితవి నీవు నేనెలా చెప్పాలి నీ ప్రశ్నలకు కాలమే బదులు పల్కాలి అంతే...